జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

కరీంనగర్

జగిత్యాల - రాజన్న సిరిసిల్ల - పెద్దపల్లి

ఆదివారం | 23 | ఫిబ్రవరి | 2025 ◆ పేజీలు : 4

## తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కలెక్టర్ సత్యప్రసాద్



జగిత్యాల్ టౌన్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)

జగిత్యాల జిల్లా కేంద్రానికి వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పుల్ల కార్తీక్ ని పోలీస్ గెస్ట్ హౌస్ లో మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క ఇచ్చి స్వాగతం పలికిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్. వీరితో పాటు జగిత్యాల ఆర్డీవో మధు సుదన్ కూడా ఉన్నారు.

## మల్లాపూర్ లో పర్యటించిన ఎంపీ ధర్మపురి అరవింద్

– పసుపు కొమ్ముల మాలతో ఎంపీ కి సన్మానం



మల్లాపూర్ ఫిబ్రవరి 22, ప్రజాజ్యోతి:

పసుపు బోర్డు సాధించి మొదటిసారి మండలానికి వచ్చిన నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పసుపు బోర్డు సాధించడం అర్షనీయమని పసుపు కొమ్ముల మాలను మెడలో వేసి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనంగా సన్మానించి పసుపు రైతుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు మల్లాపూర్ మండలంలో నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ పర్యటించారు. ఈ సందర్భంగా భారతీయ జనతా పార్టీ కార్యకర్త లవంగ శివ నూతన గృహప్రవేశ కార్యక్రమానికి హాజరై శుభాకాంక్షలు తెలిపారు.పసుపు బోర్డు సాధించి మొదటిసారి మండల కేంద్రానికి వచ్చిన ఎంపీ ధర్మపురి అరవింద్ కి పసుపు కొమ్ముల మాలతో కార్యర్తలు సన్మానం చేశారు.వారితో పాటు జాతీయ పసుపు బోర్డు చైర్మన్ పల్లె గంగా రెడ్డి, పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అంజిరెడ్డి, కుమార్తె కుమారి అశ్విత రెడ్డి,మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు ముష్కరి కుమార్,లవంగ శివ,భారతీయ జనతా పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



2 లో

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు

- జిల్లాలో పలు ఇసుక రీచ్ లను సందర్శించిన జిల్లా కలెక్టర్
- అధికారులు సమన్వయంతో పని చేయండి
- జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

## గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్





– విద్యార్థులతో రాత్రి బస చేసిన కలెక్టర్

మెట్ పల్లి ఫిబ్రవరి 22,ప్రజాజ్యోతి:

మెట్ పల్లి మండలంలోని పెద్దాపూర్ గురుకుల పాఠశాలను జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు.పాఠశాలలోని పరిసరాలు, కిచెన్, వసతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో కాసేపు ముచ్చటించి,గురుకుల పాఠశాల విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.కలెక్టర్ రాత్రి గురుకులంలోనే బస చేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్,ఎంపీడీవో మహేశ్వర్ రెడ్డి,ప్రిన్సిపాల్ మాధవి లత,ఆర్ఐ ఉమేష్,సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా నిరుద్యోగ యువతతో ప్రచార సమావేశంలో పాల్గొన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



జగిత్యాల, ఫిబ్రవరి22, ప్రజాజ్యోతి:

జగిత్యాల పట్టణంలోని ఇంద్ర భవన్ లో ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ... గత ప్రభుత్వం ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో విఫలమై అధికారం కోల్పోయిందని అన్నారు. తెలంగాణ సాధననే నీళ్లు నిధులు నియామకాలు కానీ గత ప్రభుత్వం వీటిలో విఫలం కావడంతో

మిగతా 2 లో...

# గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా నిరుద్యో యువతతో ప్రచార సమావేశంలో పాల్గొన్నా పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



(మొదటి పేజీ తరువాయి...)

కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టారు అని అన్నారు... ఈ ప్రభుత్వం ఆ పొరపాటు చేస్తే మాకు కూడా అదే రిజల్ట్ ఉంటుంది కానీ కాంగ్రెస్ ప్రభుత్వం మొదటి సంవత్సరంలో 56,000 ఉద్యోగులు కల్పించింది అని గుర్తు చేశారు. త్వరలో మెగా డి ఎస్ సి గ్రూప్స్ నోటిఫికేషన్ ప్రభుత్వం విడుదల చేస్తుంది అని అన్నారు. గత ప్రభుత్వంలో ఉద్యోగ నోటిఫికేషన్ లేక నిరాశతో ఉన్న మన లైబ్రరీలో నిరుద్యోగులు నూతన ప్రభుత్వం ఏర్పాటు అయిన తదుపరి ఉద్యోగాలు పొందిన విషయం మీకు తెల్సిందే. ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉన్న అభ్యర్థులలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి మెరుగైన అభ్యర్థి అని అన్నారు... విద్యావంతుడు విద్యావేత్త నరేందర్ రెడ్డి ఇతర పార్టీల అభ్యర్థులను పోల్చండి. రియల్ ఎస్టేట్ వ్యాపారులను కాదు విద్య వంతుడు నరేందర్ రెడ్డిని గెలిపించండి అని కోరారు. మీ సమస్యలు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాను లైబ్రరీ భవనం మరియు మధ్యాన భోజనం మరియు మౌలిక సదుపాయాల కల్పనలు కృషి చేస్తా అని తెలిపారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు



*కోరుట్ల ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి*

అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ పేర్కొన్నారు. ఈ మేరకు జగిత్యాల జిల్లాలోని నాగులపేట్, తక్కలపల్లి , కథలాపూర్, గ్రామాల సరిహద్దుల్లో ఉన్న వాగు పరివాహక ప్రాంతాలని సందర్శించి, అధికారులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు పలు సూచనలు ఇచ్చారు.కథలాపూర్,తక్కలపల్లి, సిరికొండ,నాగులపేట్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఇసుక రీచ్లలో 360 డిగ్రీస్ సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని రెవెన్యూ అధికారులకి పలు సూచనలు ఇచ్చారు. అదేవిధంగా ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన ఇసుకరీచులలో ఇసుకను అక్రమంగా తరలించకుండా కందకలను తవ్వించారు. రెవెన్యూ, పోలీస్ శాఖ, అలాగే మైనింగ్ శాఖ, అధికారులు సమన్వయంతో పనిచేసి అక్రమ ఇసుక రవాణా కి అడ్డుకట్ట వేయాలని, పలు సూచనలు ఇచ్చారు. అక్రమంగా ఇసుకను తరలిస్తే ఆయా ట్రాక్టర్లను, టిప్పర్లను, లారీలను ,సీజ్ చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టకుండా రెవెన్యూ శాఖ పరంగా ఇసుకను తరలించేందుకు చలన కట్టే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కథలాపూర్ ఎమ్మార్వో వినోద్, కథలాపూర్ ఎస్సై నవీన్ ,కోరుట్ల ఎస్సై 2 రామచంద్రం, తదితరులు పాల్గొన్నారు




ప్రజాజ్యోతి
సుల్తానాబాద్ పట్టణంలో ప్లాస్టిక్ నిషేధం ఉందా !

పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

విక్రయాదారులు నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవు

మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్

# ప్లాస్టిక్ వాడకాలు... తగ్గించేందుకు చర్యలు

## ప్రజాజ్యోతి ఎఫెక్ట్

*సుల్తానాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)*

సుల్తానాబాద్ లో ప్లాస్టిక్ నిషేధం ఉందా అనే (ప్రజా జ్యోతి) కథనానికి మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ స్పందించారు శనివారం మండల కేంద్రంలోని ప్లాస్టిక్ కవర్స్ గ్లాసులు తయారీ, దుకాణ యజమానుల తో మున్సిపల్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు వాతావరణం కలుషితం చేసే ప్లాస్టిక్ విక్రయాలు నిలిపివేయాలి కోరారు ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ నియాజ్ మాట్లాడుతూ నిత్యం ప్లాస్టిక్ వాడకం అధికమవు తుందని తద్వారా వాతావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందని ఎక్కడ చూసినా కవర్లు కుప్పలు కుప్పలుగా కనబడుతున్నాయని నిత్యం ప్రతి వ్యాపారి వేలాది కవర్లను విని యోగదారులకు వివిధ సామాగ్రి తో అందిస్తున్నారని తద్వారా కవర్ల వాడకం అధికమవుతుందని, అలాగే రోడ్లు డ్రైనేజీలు ఖాళీ స్థలాలలో విపరీతంగా గుట్టలుగా ప్లాస్టిక్ నిల్వలు పేరు కు పోతున్నాయని వీటిని పశువులు సైతం మేయడంతో జీర్ణం కాక పోవడంతో అవి అనేక సందర్భాలలో మృత్యువాత పడుతున్నాయని వివరించారు. హోటల్ యజమానులు సైతం పేపర్ గ్లాసుల పేరుతో అందిస్తున్న టీ కాఫీ లాంటివి ఆ గ్లాసులో తాగడంతో అది రోగాలకు దారి తీసే అవకాశాలు ఉన్నాయని హోటల్ వ్యాపారులు పేపర్ గ్లాసులు నిలిపివేయాలని సూచించారు. 15 రోజులలో వీటిని నిలిపివేయాలని తక్షణమే పేపర్ బ్యాగులు, జనపనారా సంచులు విక్రయాలు చేపట్టాలని సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే తరచు దాడులు నిర్వహిస్తామని అధిక మొత్తంలో జరిమానాలు విధించడం తోపాటు దుకాణ లైసెన్సును రద్దు చేస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో . సానిటరీ ఇన్స్పెక్టర్ క్రాంతి కుమార్, మండల కేంద్రంలోని విక్రయిదారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీవోలు గ్రామ కార్యదర్శులతో ఉపాధి హామీ పనులపై సమీక్షలు చేయాలి

ప్రతి గ్రామంలో 50 మంది పైన ఉపాధి హామీ కూలీలు నమోదయి ఉండాలి

మార్చి 10 లోపు 100 శాతం ఇంటి పన్ను వసూలు చేయాలి

జగిత్యాల కలెక్టర్ సత్యప్రసాద్






*జగిత్యాల బ్యూరో ఫిబ్రవరి 22 ప్రజా జ్యోతి:*

ప్రతి గ్రామంలో 50 మంది పైన ఉపాధి హామీ కూలీలను పెంపొందించుకొని పనులు చేయాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ పేర్కొన్నారు.జిల్లా అధికారులతో ఉపాధి హామీ పనుల పురోగతిపై సమీక్షించిన జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్శనివారం రోజున జిల్లాలోని అన్ని మండలాల ఎంపీడీవో ఎంపీఓ ఏపీవో లు జిల్లా అధికారులతో జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఆయా మండల వారీగా ఉపాధి హామీ కూలీల పెంపు సమ్మర్ యాక్షన్ ప్లాన్ , ఇంటి పన్ను వసూలు వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో అన్ని గ్రామంలో ఉపాధి హామీ కూలీలు పెంపు కోసం ఒక్కొక్క గ్రామంలో 50 మందికి తక్కువ కాకుండా ఉపాధి హామీ కూలీలను పెంపొందించాలని అధికారులకు ఆదేశించారు.ఈజీఎస్ పనులపై ప్రతి గ్రామంలో పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని వెళ్లాలని ఎంపీఓలకు ఆదేశించారు. మార్చి నెల 10 తేదీ వరకు ఇంటి పన్ను వసూలు 100 శాతం పూర్తి చేయాలని అన్నారు.వేసవికాలం ప్రారంభం అవుతున్న నేపథ్యంలో జిల్లాలో ప్రతి ఒక్క గ్రామాల్లో తాగునీటి ఇబ్బందులు లేకుండా పక్కాగా చర్యలు తీసుకోవాలని సూచించారు.అలాగే గ్రామంలో త్రాగునీరు అందించే చేతి పంపులు త్రీఫేస్ టూ పేస్ మోటర్లు రిపేరు చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు.నర్సరీలు సంరక్షణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్ని నర్సరీలో రిజిస్టర్లను పక్కాగా నమోదు చేయాలని అన్నారు.వేసవి కాలం నేపథ్యంలో మొక్కలు ఎండిపోకుండా నీటి సదుపాయం కల్పించి మొక్కలను సంరక్షించాలని నర్సరీలో ఉపాధి హామీ కూలీలకు త్రాగునీటి సదుపాయం కల్పించాలని అన్నారు. జిల్లాలో పెండింగ్ ఉన్న ట్రేడ్ లైసెన్స్ గడువు ముగిసినా వాటిని రెన్యువల్ చెయ్యాలని అలాగే జిల్లాలో పెండింగ్ ఉన్న 12 సెల్ టవర్ దరఖాస్తులను పరిశీలించాలని తెలిపారు.ఈ సమావేశంలో డి ఆర్ డి ఓ , రఘు వరుణ్ డిపిఓ, మదన్ మోహన్, మున్సిపల్ కమిషనర్ చిరంజీవి సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అలరించిన మెమోరీస్ -2k25 జ్యోతి హైస్కూల్ వీడ్కోలు వేడుకలు








**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)**

జగిత్యాల పట్టణంలోని జ్యోతి హై స్కూల్ ఐఐటి అకాడమీ లో మెమోరీస్ పేరిట పదవ తరగతి విద్యార్థులకు వీడ్కోలు వేడుకలు నిర్వహించారు. ప్రతి విద్యార్థి జీవితంలో పాఠశాల అనుభవాలు ఓ విలక్షణమైన, సులక్షణమైన అధ్యాయములు. అట్టి పేజీలు ముడిపెట్టి, కొత్త జీవితాన్ని ఆవిష్కరించే కీలక దశ వీడ్కోలు వేడుక. ఈ కార్యక్రమన్ని పాఠశాల డైరెక్టర్ బియ్యల హరి చరణ్ రావు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ మాట్లడుతూ మీ భవిష్యత్తు మీ చేతుల్లోనే ఉంది. శ్రమ, పట్టుదల, నమ్మకం ఉంటే ఏ లక్ష్యమైనా చేరుకోవచ్చు. అనేది ప్రతి ఒక్క విద్యార్థికి పదవ తరగతి అనేది ఒక కీలకమైన మలుపు దశ. ఈ సమయంలో మనము అనగా ప్రతి విద్యార్థి తమ దిశా దశ నిర్దేశాన్ని ఒక కచ్చితత్వంగా ఉంటూ ప్రణాళిక బద్దంగా ఉంటూ ముండ్ల బాటని పూలబాటగా మార్చుకొని విద్యార్థి దశని సక్రమంగా నిర్వర్తించుకొని ఒక మలుపుని మలుపు కొని తమ తమ జీవితాన్ని 15 సంవత్సరాలు విద్యార్థి దశలో కష్టపడి చదువుకుంటూ ఏ చెడు వ్యసనాలకు లొంగకుండా ఉండకుంట ఉంటూ సక్రమంగా ఉంటూ చదువులో కష్టపడి అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఈ 20 సంవత్సరాలు కష్టపడి చదివితే జీవితాంతం సుఖంగా జీవించవచ్చు.తల్లిదండ్రులు తమపై ఉంచిన నమ్మకాన్ని స్వార్థకం చేసుకొని ముందుకు వెళ్ళవచ్చు. అని ప్రేరణాత్మక సందేశం ఇచ్చారు. ప్రతి ఒక్కరికి పరీక్షలు సవాళ్లు ఇస్తాయి, కానీ మీరు వాటిని అధిగమించగలరు అదే విజయం అంటే గమ్యం కాదు, ఇది ఓ నిరంతర ప్రయాణం. నిజాయితీగా కష్టపడితే, విజయం మీమ్మల్ని వెతుక్కుంటూ వస్తుంది. అంటూ విద్యార్థులను ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగమని సూచించారు.ఈ వీడ్కోలు వేడుకల్లో హాస్యం, ఆనందం, భావోద్వేగాలు, మరియు స్మృతులతో నిండిన క్షణాలు విద్యార్థులను, ఉపాధ్యాయులను మురిపించాయి.విద్యార్థులు స్వీయ ప్రతిభను ప్రదర్శిస్తూ, సాంస్కృతిక ప్రదర్శనలు, పాటలు, నాటకాలు నిర్వహించారు. ఈ వీడ్కోలు వేడుకల్లో ఈ పది సంవత్సరాలు తమతో అనుబంధాన్ని పెంచుకున్న ఉపాధ్యాయిని ఉపాధ్యాయుల ను విడిచిపెట్టి పోలేక పోతున్నామని కన్నీటి పర్వతమయ్యారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్స్ బియ్యల హరి చరణ్ రావు, శ్రీధర్ రావు, మౌనిక రావు, జె.హరి చరణ్ రావు , అజిత,రజిత ఉపాధ్యాయ బృందం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం, పౌష్టికాహారం పై పూర్తి స్థాయిలో అవగాహన కార్యక్రమం..

**ముఖ్య అతిథిగా జగిత్యాల ఎంపిడిఓ రమాదేవి**






**జగిత్యాల, ఫిబ్రవరి22, ప్రజాజ్యోతి:**

గ్రామీణ మహిళలు ఆరోగ్యంగా ఉండటానికి కావలసిన పౌష్టికాహారం ఎలా పొందాలి వాటిని ఏ విదంగా ఉపయోగించాలి అనే అంశాలను క్షుణ్ణంగా అవగాహన కల్పించాలని జగిత్యాల రూరల్ మండల యం.పి.డి.ఓ. రమాదేవి అన్నారు.మండల సెర్ప్ కార్యాలయంలో ఐకేపీ వి.ఓ.ఏ.లకు ఆరోగ్యం పౌష్టికాహారం పై ప్రత్యేక శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో గ్రామాల్లో మహిళలకు ఆరోగ్యం పట్ల, వారు తీసుకునే ఆహారం, అలవాట్లు, శుభ్రత పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని గ్రామాల్లో వి.ఓ.ఏ.లు, గ్రామ సమాఖ్య సభ్యులు ఆయా మహిళ సంఘాలకు అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు.కార్యాలయ ఆవరణలో జాతీయ జెండా ఆకారంలో వివిధ రకాల కూరగాయలు, ఆహార పదార్థాలను ఉంచి వాటి గూర్చి ప్రత్యేక అవగాహన కల్పించి, బెల్లం, పల్లి పట్టీలు, తీపి పంపిణీ చేశారు.ఈ సమావేశంలో ఎంపిడిఓ రమాదేవి,కల్లెడ క్లస్టర్ ఐ సి.డి.ఎస్. సూపర్ వైజర్ శ్రీలక్ష్మి,ఎపియం వి.గంగాధర్, కల్లెడ పి.హెచ్.సి. ఏ.ఎన్. ఎం.లు శ్రీశైల, శైలజ, సి.సి.లు గంగారాం, శ్రీనివాస్,రవీందర్, మరియా,స్త్రీనిది అసిస్టెంట్ మేనేజర్ రాణి,సిబ్బంది పద్మ, సురేందర్,అశోక్,రూరల్, అర్బన్ మండలాల వి.ఓ.ఏ.లు తదితరులు హాజరయ్యారు.

# పట్టబద్దుల ఎమ్మెల్సీగా నరేందర్ రెడ్డిని గెలిపించండి

**ఎమ్మెల్యే విజయ రమణారావు**

**సుల్తానాబాద్ ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి)**

తెలంగాణలో కొనసాగుతున్న ప్రజా ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. ఉమ్మడి కరీంనగర్, నిజామాబాద్, మెదక్, అదిలాబాద్ జిల్లాల పట్టపదుల ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత ఉట్కూరి నరేందర్ రెడ్డి కి మద్దతుగా శనివారం సుల్తానాబాద్ లో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో నిరుద్యోగులకు, పేద ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలతో ముందుకు పోతుందన్నారు. రానున్న రోజుల్లో నిరుద్యోగులకు అనేక ఉద్యోగాల కల్పనకు ప్రత్యేక ప్రణాళికను రేవంత్ సర్కార్ సిద్ధం చేస్తుందన్నారు. గడిచిన ఏడాది కాలంలోనే అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వాన్నిదని అన్నారు. పట్టపద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన ఆల్ఫోర్స్ నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. అలాగే పట్టణంలో పలు ప్రైవేట్ పాఠశాలల్లో ప్రచారం నిర్వహించారు కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ ఏఎంసీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిరి మహేందర్, చిలుక సతీష్, దున్నపోతుల రాజయ్య, ఊట్ల రమ, బిరుదు కృష్ణ, వేగోళం అబ్బయ్య గౌడ్, కుమార్ కిషోర్ అమీర్ శెట్టి తిరుపతి తదితరులున్నారు.



# ఘనంగా జ్యోతి హై స్కూల్లో ప్రపంచ ఆలోచనా దినోత్సవం వేడుకలు



**జగిత్యాల టౌన్, ఫిబ్రవరి 22, (ప్రజాజ్యోతి)**

పట్టణంలోని జ్యోతి హైస్కూల్ ఐఐటి అకాడమీ కి చెందిన స్కౌట్స్ & గైడ్స్ విభాగం విద్యార్థులు స్కౌట్స్ అండ్ గైడ్స్ ఉద్యమ వ్యవస్థాపకులు లార్డ్ బెడన్ – పావెల్ మరియు లేడీ బెడన్ – పావెల్ పుట్టిన రోజు నీ పురస్కరించుకొని ప్రపంచ ఆలోచనా దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం జెండా ఆవిష్కరణ మరియు సర్వ ధర్మ ప్రార్థనతో ప్రారంభమైంది, ఇది ఐక్యత మరియు శాంతికి సంకేతంగా నిలిచింది. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ & జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యల హరి చరణ్ రావు మాట్లడుతూ ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 22న నిర్వహించబడే ప్రపంచ ఆలోచనా దినోత్సవం, యువతలో నాయకత్వం, శాంతి మరియు అంతర్జాతీయ స్నేహాన్ని పెంపొందించేందుకు ఉపయోగపడుతుంది అని అన్నారు.సేవా స్ఫూర్తి, బాధ్యత మరియు ప్రపంచ పౌరసత్వం అనే స్కౌటిం గ్, గైడింగ్ విలువలను విద్యార్థులు అనుసరించాలని ప్రోత్సహించారు. జ్యోతి హై స్కూల్ యాజమాన్యం విద్యార్థుల సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఇలాంటి అర్థవంతమైన కార్యక్రమాలను నిర్వహించడంలో ముందంజలో ఉంటుంది అని అన్నారు . ఈ సంవత్సరం థీమ్ "మన కథ" పైన విద్యార్థులు ప్రసంగాలు, నాటికలు, మరియు సాంస్కృతిక ప్రదర్శనల ద్వారా ప్రపంచ ఆలోచనా దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. ఐక్యత మరియు సమాజ సేవ ప్రాధాన్యత పై చర్చ నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ సెక్రెటరీ మధు సుదన్,జిల్లా స్కౌట్స్ అండ్ గైడ్స్ కమిషనర్ బియ్యల హరి చరణ్ రావు, స్కౌట్ మాస్టర్స్ , ఉపాధ్యాయ బృం దం, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్నకొండలో క్రికెట్ టోర్నమెంట్



**చొప్పదండి, ఫిబ్రవరి 22 (ప్రజా జ్యోతి):**

చొప్పదండి మండలం ఆర్నకొండ గ్రామంలో శనివారం ప్రకాశం సూపర్ లీగ్ లెదర్ బాల్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభమైంది. టోర్నమెంట్ సీజన్ 2 లో భాగంగా ఆర్నకొండ ప్రకాశం గ్రౌండ్ లో సదిశ ఫౌండేషన్ అధ్యక్షుడు గజ్జల ప్రవీణ్, ఫౌండేషన్ ట్రెజరర్ ధ్యావ నవీన్ రెడ్డి టాస్ వేసి మ్యాచ్ ప్రారంభించారు. కమర్ ఖాన్ పేట్ వర్సెస్ సర్వారెడ్డిపల్లి మధ్య మొదటి మ్యాచ్ ప్రారంభమైంది. ఈ టోర్నమెంట్ విలేజ్ టు విలేజ్ మాత్రమే నిర్వహించడం జరుగుతుందని 20 టీములు పాల్గొంటున్నట్లు నిర్వాహకులు తెలిపారు. రామడుగు క్రికెట్ క్లబ్ అధ్యక్షుడు ఎడవల్లి ఆనంద రెడ్డి, టోర్నమెంట్ ఆర్గనైజర్ లు అశోక్ రెడ్డి, రాకేష్ రెడ్డి, అంజి, మధు, అజయ్ పాల్గొన్నారు.

# ఆర్జీవన్ ను సింగరేణి సందర్శించిన డైరెక్టర్

**గోదావరిఖని , ఫిబ్రవరి 22 (ప్రజాజ్యోతి)**

సింగరేణి డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి సూర్య నారాయణ ఆర్జీవన్ ను సందర్శించారు.సింగరేణి డైరెక్టర్ గా పదవి భాధ్యతలు చేపట్టిన తర్వాత మెదటి సారిగా వచ్చిన ఆయనకు ఆర్జీవంత్ జిఎం కార్యాలయంలో జిఎం డి.లలిత్ కుమార్ శనివారం ఘన స్వాగతం పలికారు.శాలువాతో సత్కరించారు. పుష్ప గుచ్చం అందజేశారు. సింగరేణి లోనే కీలకమైన డైరెక్టర్ (ఆపరేషన్స్) గా పదవి భాధ్యతలు చేపట్టటం సంతోషకరన్నారు.ఈ కార్యక్రమంలో అధికారులు భైద్య,గోపాల్ సింగ్,కిరణ్ బాబు,చంద్ర శేఖర్,సాయి ప్రసాద్,చిలక శ్రీనివాస్,రమేష్,ఆంజనేయ ప్రసాద్,శివ నారాయణ,కుమార స్వామి,బాస్కర్,హనుమంత రావు,క్రాంతి కుమార్ పాల్గొన్నారు.



## ఎల్లంపల్లి నీటిని అందించి రైతులను ఆదుకోవాలి

★ మాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్



**కొడిమ్యాల,ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి ):**

ఎల్లంపల్లి నీటిని అందించి రైతులను ఆదుకోవాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకె శంకర్ అన్నారు.శనివారం మండలంలోని శ్రీరాములపల్లి గ్రామంలో తూమును మూసిన ప్రదేశాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరాములపల్లి గ్రామంతో పాటు చొప్పదండి నియోజకవర్గంలో ఆరు మండలాల రైతులకు ఎల్లంపల్లి నీటిని అందించి రైతులను ఆదుకోవాలన్నారు.గత 10 సంవత్సరాలలో ఏనాడు గుంట భూమి ఎండలేదన్నారు.మూసివేసిన తూమును వెంటనే తెరిపించాలన్నారు. నాయకులు నరేందర్ రెడ్డి,అంజన్ కుమార్,అంజి తదితరులున్నారు.

## మ్మెల్సీ పోరు..ప్రచారం జోరు

★ ఇంటింటి ప్రచారంలో దూసుకుపోతున్న కాంగ్రెస్



**కొడిమ్యాల,ఫిబ్రవరి 22,(ప్రజాజ్యోతి ):**

ఇంటింటి ప్రచారంలో కాంగ్రెస్ దూసుకుపోతుంది.పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా కొడిమ్యాల మండలం నాచుపల్లి గ్రామంలో కాంగ్రెస్ అభ్యర్థి నరేందర్ రెడ్డికి మద్దతుగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు శనివారం ఇంటింటి ప్రచారం చేపట్టారు.తమ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టభద్రులను కోరారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ముత్యం శంకర్,మండల అధ్యక్షుడు గాజుల అజయ్ గౌడ్,ప్యాక్స్ చైర్మెన్ మేనేని రాజనర్సింగరావు, ఏయంసీ డైరెక్టర్ బర్ల లింగయ్య,గ్రామశాఖ అధ్యక్షుడు తాళ్ళపెల్లి అంజయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు చిర్ర చింటు,అంతడుపుల జలెందర్, విక్రమ్, భరత్,తిరుమలేష్,తిరుపతి,గౌతమ్,నిఖిల్,క్రిష్ణ,వెంకటేష్,గంగరాజం తదితరులు పాల్గొన్నారు.

## మండలానికి 2360యూరియా బస్తాలు దిగుమతి

★ సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణారెడ్డి

**చిగురుమామిడి ఫిబ్రవరి 22(ప్రజా జ్యోతి )**



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలంలో యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు పడుతుండగా సింగిల్ విండో చైర్మన్ జంగా వెంకటరమణా రెడ్డి రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకు వెళ్లినట్లు తెలిపారు.మండలంలోని రైతుల అవసరాలకు అనుగుణంగా యూరియాను దిగుమతి చేయాలని మంత్రిని కోరినట్లు చెప్పారు.చిగురుమామిడి గ్రామానికి 9వందల బస్తాలు,రేకొండ గ్రామానికి 560 బస్తాలు,ఇందుర్తి గ్రామానికి 9వందల బస్తాలు దిగుమతి చేసినట్లు రమణారెడ్డి పేర్కొన్నారు. రైతులకు సరిపడా యూరియాను దిగుమతి చేస్తామని రైతులు ఆధర్యపడవద్దని రమణారెడ్డి రైతులను కోరారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నేతలు కీలక పాత్ర వహించాలి

– ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

– కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

– ఎమ్మెల్సీ ఎన్నికల కోరుట్ల నియోజకవర్గం కోఆర్డినేటర్ బాషా వేణు యాదవ్

కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



**కోరుట్ల ఫిబ్రవరి 22 ప్రజాజ్యోతి ప్రతినిధి**

పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కీలక పాత్ర వహించాలని కోరుట్ల నియోజకవర్గ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఇంచార్జ్ వరంగల్ నియోజకవర్గ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అన్నారు కోరుట్ల పట్టణంలోని జువ్వాడి కృష్ణారావు స్వగృహం జువ్వాడి భవన్ లో శనివారం ఎమ్మెల్సీ ఎన్నికలపై విలేకరుల సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రవీందర్ మాట్లాడుతూ ఈనెల 27న జరిగే పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి గెలుపుకు కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్యుఐ మహిళా కాంగ్రెస్ నాయకులు సమిష్టిగా కృషి చేయాలని కోరారు ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న పార్టీ కాంగ్రెస్ పార్టీ అని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటినుండి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 18 గంటలు నిరంతరాయం ప్రజా శ్రేయస్సు కోసం కృషి చేస్తున్నారన్నారు గత ప్రభుత్వాలకు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానికి ఎంత వ్యత్యాసం ఉందో ప్రజలే గమనించాలన్నారు ఉద్యోగస్తులు ఉద్యోగాలు చేయడమే కానీ ప్రమోషన్లు ఉండేది కావని కానీ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ప్రమోషన్లు బదిలీలు చేపట్టడం జరిగిందన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన నాడు 6500 కోట్ల అప్పులు ఉన్నప్పటికీ కూడా ఎన్ని కష్టాలు ఎదురైనా ప్రభుత్వ ఉద్యోగులకు మాత్రం మొదటి తేదీనే జీతాలు అందిస్తున్నామని గత ప్రభుత్వంలో ఎప్పుడు జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి ఉండేది అన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక కమిట్మెంట్తో ఈ ప్రభుత్వాన్ని నడుపుతూ అన్ని వర్గాలను సమన్వయం చేస్తూ అభివృద్ధి సంక్షేమం వైపు అడుగులు వేస్తున్నారు కమిట్మెంట్ ఉన్న పార్టీ ఏదైనా ఉందా అంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ అని అన్నారు కావున మేధావులు విద్యావంతులు ఆలోచించాలని కోరారు నరేందర్ రెడ్డి ఒక సామాన్య వ్యవసాయ కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి కాబట్టి రేపు ప్రతి ఒక్కరి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటారని కాబట్టి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే విధంగా ఎక్కువ శ్రద్ధ వహిస్తున్నామని గత ప్రభుత్వాలు పదేళ్లలో చేయలేని పనిని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే డీఎస్సీ తో ఉద్యోగ కల్పన చేపట్టడం జరిగిందన్నారు గతంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రేషన్ ద్వారా 11 రకాల సరుకులను అందిస్తే గత బిఆర్ఎస్ ప్రభుత్వం కేవలం ఒక బియ్యాన్ని మాత్రమే సరఫరా చేసిందన్న విషయాన్ని గుర్తు చేశారు కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ఇచ్చిన హామీలను చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను వివరిస్తూ రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి ని గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు నరేందర్ రెడ్డి గెలుపులో ఎక్కడ ఎక్కువ మెజారిటీ వస్తే అక్కడ అభివృద్ధి అనేది ఎక్కువ జరుగుతుందన్న విషయాన్ని గుర్తు చేశారు కావున కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని మెజార్టీ దిశగా కృషి చేయాలన్నారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ గతంలో ప్రతిపక్షంలో ఉండి కూడా ప్రశ్నించే గొంతుకగా జీవన్ రెడ్డిని ఎమ్మెల్సీగా గెలిపించామని అదేవిధంగా రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో నరేందర్ రెడ్డి ని కూడా అదే విధంగా గెలిపించాలని కోరారు ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో 3 లక్షల 45 వేల కోట్లు ఉంటే కేవలం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 1 లక్ష 45 వేల ఓట్లు ఉన్నాయన్నారు అలాగే కోరుట్ల నియోజకవర్గంలో సుమారు 8763 ఓట్లు ఉన్నాయని అందులో 8 వేల ఓట్లు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డి కి మొదటి ప్రాధాన్యత ఓటు వేసే విధంగా కృషి చేయాలన్నారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గడచిన 11 నెలల్లో 54 వేల ఉద్యోగాల భర్తీ చేయడం జరిగిందని కావున కాంగ్రెస్ పార్టీ చేపడుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించే విధంగా కృషి చేయాలని కోరారు గడచిన పది సంవత్సరాల్లో ఉద్యోగులకు ట్రాన్స్ఫర్లుగానే ప్రమోషన్లు చేపట్టలేదని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ట్రాన్స్ఫర్లు ప్రమోషన్లు చేపట్టినడం జరిగిందని తెలిపారు కావున కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి నరేందర్ రెడ్డి కి రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించే విధంగా కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ మహిళా కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ విభాగాల నేతలు కృషి చేయాలన్నారు ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కులమతాలకు అతీతంగా అభివృద్ధి కోసం కృషి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేరుస్తున్నారని తెలిపారు ప్రతిపక్షాలు లక్ష రూపాయల ఖర్చు చేస్తూ కొన్ని యూట్యూబ్ ఛానల్స్ లో అసత్య ప్రచారాలు చేస్తున్నారని అర్పించారు కాంగ్రెస్ సోషల్ మీడియా అప్రమత్తంగా ఉండి ప్రతిపక్షాలు చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొట్టే విధంగా కృషి చేయాలన్నారు నరేందర్ రెడ్డి విద్యారంగానికి ఎంతో సేవ చేస్తూ ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధి కల్పిస్తున్నారు అన్నారు రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 13 నెలల కాలంలో డిఎస్సీ ద్వారా 60 రోజుల్లోనే 8500 ఉద్యోగాలు గ్రూప్ వన్ ఉద్యోగాలు వివావికాసం ద్వారా 52 వేల ఉద్యోగాలు కల్పించామని తెలిపారు అనంతరం జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ నరేందర్ రెడ్డి ఒక సామాన్య కుటుంబం నుంచి వచ్చిన వ్యక్తి అని ఆయన గతంలో ఇండ్లలోకి వెళ్లి ట్యూషన్ చెప్పేవారని సుమారు 20 30 కిలోమీటర్ల దూరం వెళ్లి ట్యూషన్ చెప్పిన గొప్ప వ్యక్తి నరేందర్ రెడ్డి అన్నారు అలా అంచలంచలుగా ఎదుగుతూ ఆంధ్ర కళాశాలలను తెలంగాణకు రాకుండా అడ్డుకట్ట వేయడంలో ఎంతో కృషి చేశారని ఆల్ ఫోర్స్ కళాశాలను స్థాపించి ఎంతోమందికి ఉపాధి కల్పించారన్నారు నరేందర్ రెడ్డి జగిత్యాల జిల్లా కొడిమ్యాల వాస్తవ్యులు అన్నారు కావున రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో బ్యాలెట్ పేపర్లో రెండో నెంబర్ పై ఉన్న కాలంలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి నరేందర్ రెడ్డిని గెలిపించాలని కోరారు కోరుట్ల మెట్పల్లి మున్సిపాలిటీలో సుమారు 3900 ఓట్లు ఉన్నాయని ఆ ఓట్లన్నీ కూడా కాంగ్రెస్ పార్టీకి పడే విధంగా కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కృషి చేయాలని కోరారు నరేందర్ రెడ్డిని గెలిపించుకుంటే నియోజకవర్గం మరింత అభివృద్ధి చేసుకునే అవకాశం ఉంటుంది కావున నాయకులు కార్యకర్తలు ఆ దిశగా కృషి చేయాలని కోరారు అనంతరం వేణు యాదవ్ మాట్లాడుతూ ఈ పట్టభద్రుల ఎన్నిక ప్రతిష్టాత్మకమైనదని బిఆర్ఎస్ అభ్యర్థి నిల్పకుండా బిజెపికి సపోర్ట్ చేస్తుందన్నారు నరేందర్ రెడ్డి మంచి విద్యావేత్త ఎంతోమందికి విద్యను అందించి వేల మంది విద్యార్థులకు మంచి భవిష్యత్తును కల్పించిన నాయకుడని కాబట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయనను ప్రస్తుత ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బలపరచడం జరిగిందని కావున ప్రతి ఒక్క నాయకుడు కార్యకర్తలు నరేందర్ రెడ్డి గెలుపు కోసం కృషి చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో కోరుట్ల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్ ఉపాధ్యక్షులు ఎంఏ నయీమ్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పెరుమాండ్ల సత్యనారాయణ జిల్లా మైనారిటీ ఉపాధ్యక్షులు వసీం మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు మచ్చ కవిత జిల్లా ఉపాధ్యక్షురాలు సోగ్రాభి ఎంబేరి సత్యనారాయణ చిటి మేల్లి రంజిత్ గుప్తా మాజీ మున్సిపల్ చైర్మన్ వేణుగోపాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అన్నం అనిల్ పుప్పాల ప్రభాకర్ ఎంబెరి నాగభూషణం సంఘ లింగం చిట్యాల లక్ష్మీనారాయణ ఎడ్ల రమేష్ పసుల కృష్ణ ప్రసాద్ సదుల వెంకటస్వామి రిజ్వాన్ తెడ్డు విజయ్ పాషా చంద్రశేఖర్ అజయ్ కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

